









ధూపాటి సంపత్కుమారాచార్య

చిట్టిపంతులుకి హైద్రాబాదు సిటీ చూడా లనిపించింది. అనిపించదూ-అందరికీ అనిపిస్తుంది. అదేమో ఆంధ్రప్రదేశ్ రాజధానియే! పైకాక పోయినా అది సుందర నగరం. చిట్టిపంతులుకు "చింతకాయపాలెం" తప్ప యింకేమీ తెలీదు. రైలు ఎక్కింది చిట్టిపంతులుగారి ఏడెన్మిదేళ్ళ వయస్సులోగావాల్ను! ఇప్పుడేమో చిట్టిపంతుల వయసు చిల్లరగా ముప్పైఎన్మిదేళ్లు. కాయబారిన శరీరం! చింతకాయపాలెం అవతల నాల్గుమైళ్ళు నడిచిపోతే ఓ బస్సు వస్తుంది. దాన్లో సుమారు నూటమైళ్ళు ప్రయాణం చేస్తే ఓ రైలుస్టేషను వస్తుంది. అక్కడ నుండి రైలెక్కితే రెండు రోజులకు హైద్రాబాదు వస్తుందట.

చిట్టిపంతులు యీ నెలలో వెళదాం. యీ నెలలో అని ఎప్పటికప్పుడు వాయిదాలు వేసి, ఆ కోరికను చంపుకునేవాడు. కోరికలు కొన్ని రకాలు! అవి తీరటం సాధారణంగా జరగవుట. (పోదురూ! యిప్పటి శాస్త్ర విజ్ఞానం ఆ మాట ఒప్పుకోదు అన్నాడు మా యం. యస్. సి విద్యార్థి) అందుకని తీరకుండా పేరుకపోయిన కోరికల్ని తీరుబడిగా దాచుకునేందుకు మనసులో చోటుండాలి. సరే ఆ గొడవెందుకూ? మనకి! చిట్టిపంతుల విషయమేగా మనక్కావల్సింది. చిట్టిపంతులు యిక తొందర పెడుతున్న కోరికను కాదనలేక పోయాడు. జనవరిలో మాంచి ఎగ్జిబిషనుందట? అప్పుడే వెళ్గొందాం అనుకున్నాడు ప్రోగ్రాం. ఎవరినైనా హైద్రాబాద్ తెలిసినవాడిని తీసుకెళదాం అంటే-వాడి ఖర్చులూ తనవీ కలసి మొత్తం చాలా డబ్బు ఖర్చవుతుంది. అందుకని ఒక్కడే వెళ్ళాలని సంకల్పించుకున్నాడు. ఆత్మవిశ్వాసం లేందే ఎలా బ్రతకటం! అద్దంలో ముఖంచూసుకొని అబ్బో చాలా అందంగావున్నాను సుమీ అనుకుంటేనేగా బజారు కెళ్ళేది.

చిట్టిపంతులు హైద్రాబాదు వెళ్తున్నాడని చింతకాయపాలెంలో ప్రతి నన్నపాపకూ తెల్సిపోయింది. అతడావూరి మనిషే గాబట్టి ఎరిగున్న వాళ్ళంతా తిరిగిరాక మానడని తలోపని చెప్పటం ప్రారంభించారు.

"అన్నా! పట్నంలో ఆవకాయపచ్చడీ, మామిడి కాయపచ్చడీ, చింతకాయ తొక్కూ సీసాల్లో అమ్ముతారట, ఓ డజను ఆవీ, అరడజను ఇవీ తీసుకు రావూ" అంది మాలక్ష్మమ్మ నోరూరుతుంటే ఆపుకోలేక - ఓ పదిరూపాయల నోటు యిస్తూ!

"మాంచి గాజులుంటే తే బావా!" అంది గంగమ్మ. ఇలా వసూలు చేసుకున్న డబ్బూ, ఎరిగున్నవాళ్ళు ఇచ్చిన అడ్రసులు పట్టుకొని ఓ శుభ ముహూర్తాన బయలుదేరాడు! ఓ వారం ముందే తాను వస్తున్నట్లు వేలిడిచిన మేనమామ కొడుక్కి ఉత్తరం రాశాడు. సరే, ఇంకేం చిట్టి పంతులు ఎక్కిన రైలు తిన్నగా ఓ రోజు మాత్రమే లేటుతో (ఇప్పుడు రైళ్ళ లేట్లు గంటల్లో చెప్పరు. రోజులు వారాలేట! ఇంకా ప్రగతి సాధిస్తే నెలల్లో చెప్తారట!) నాంపల్లి చేరింది. అక్కడితో బండి యికెక్కడికీ కదలదని విన్న చిట్టిపంతులుకు హైద్రాబాద్ అంటే నాంపల్లి అని తెలీదు. అందరూ దిగుతుంటే తాను దిగి టికెట్ యిచ్చేసి హైద్రాబాద్ ఎటు వెళ్ళాలి! అడిగాడు. ఆ టికెట్ కలెక్టరేమో నవ్వుకొని వూరుకున్నాడు.

చిట్టి పంతులు హైద్రాబాద్ అంతా తిరిగి ఏమేమి చూశాడో చెప్పటానికి అట్టే యీ రచయిత సిద్ధంగాలేడు. (ఏం! నాకొక్కడికీ తీరుబడి అనుకున్నారా?) ఒక్క బస్సుల గురించి మాత్రమే చిట్టి పంతులు ఉద్దేశ్యాలు. అతడు చేసిన ప్రయాణాలు చెప్పటం యిప్పట్లో సాధ్యమైనపని: )

చిట్టి పంతులుగారి చిన బావమ్మర్ది హైద్రాబాద్లో చాలా ఉద్యోగాలు చేశాడు. అలా అన్ని ఉద్యోగాలు చేయటానికి కారణం కొన్ని పోస్టులు ఎత్తేసినప్పుడల్లా ఊస్టు అవటమే! ఈ మధ్య మూడేసి నెలలు మాత్రం ఆయుష్షుగల ఓ క్లర్కు పోస్టు దొరికింది. అంటే అనాడు సావిత్రి భర్తకు మల్లే అదీ ఆయుష్షు తక్కువది! మూడో నెల వచ్చేసరికి అది వుంటుందో ఊడుతుందో తెలీటం కష్టం! అందుకని అతడు హైద్రాబాద్‌కు చాలా దూరంలో ఒక్క గది మాత్రమే అద్దెకు తీసుకున్నాడు. తానే బ్రహ్మచారిలాగా వుండటంవల్ల - తన భార్యను మళ్ళీ తెచ్చుకోవటం ఎందుకనీ, ఆ ఉద్యోగం వూడితే మళ్ళీ తానూ యమధర్మరాజుగారి దాకా పోయిరావాల్సి వుంటుందని వూహించుకొని వూరుకున్నాడు! (కుటుంబ నియంత్రణానికి కొత్త పద్ధతి!) అతని పేరు పాపాచలం. అతని భార్య పేరు సింహాచలం. వాళ్ళవూరు గరుడాచలం. సరే మధ్యలో పాపాచలంగారి సంగతెందుకూ?

పాపాచలం గారు చాలా పొదుపు మనిషి. ఆ పొదుపు అన్నింట్లోనూ కాదు. అతని సిగిరెట్లు ఖర్చు, టీ, కాఫీల ఖర్చు దగ్గర పొదుపు లేదు. ఎటొచ్చీ తిండి దగ్గరే! చిట్టి పంతులు వస్తున్నాడన్నప్పటినుండి అతనికి ఒకటే బెంగ. మరి తప్పుతుందా! స్టేషనుకు వెళ్ళి చిట్టి పంతులును తీసుకొని రాకపోతే ఎలా? పాపాచలంకు ఓ చక్కని ఐడియా వచ్చింది. చిట్టిపంతులున్న నాలుగురోజులూ తానూ హోటల్లోనే తింటే? ఇద్దరి ఖర్చు అతని నెత్తినే రుద్దచ్చు. అందుకని ఎక్కడలేని ప్రేమా తెచ్చిపెట్టుకొని చిట్టిపంతుల్ని రిసీవ్ చేసుగోటానికి వెళ్లాడు.

చిట్టిపంతులు చూసినప్పటినుంచి హైద్రాబాదు బస్సులకు బ్రయివరతో పని లేదు. జనానికి ఆ బస్సు కదలికతో వుందీ, ఆగివుందీ అనవసరం! సీటులు అక్కర్లేదు! ఉర్సింగులూ, బస్సుమీద రెండెడ్లబండిలాంటి పెద్ద అంతస్తులు వుంటేచాలు. అసలు సందేహంకాని ఎంత స్పీడులో వున్న బస్సునైనా ఎక్కి సజీవంగా వుండటం కొందరికి అలవాటు అట్టే! స్టేషనగ్గర ఆగివున్నబస్సు హైద్రాబాదు నగర వాసులు ఎక్కనే ఎక్కరు! కొందరు రష్ లేని బస్సు ఎక్కరుట కొందరు ఈ ప్రపంచం మాయ! మన జీవితం నీటి బుడగ వంటిది. ఎప్పుడో ఏ క్షణంలోనో రాలిపోక తప్పదని ఆ క్షణాల నెదురు చూస్తున్నట్లు ఫుట్‌బోర్డుమీదో ఎక్కడో నిల్చుంటారు.

ఇంకొందరు బస్సుకి సంబంధించి ఊడిరాని ఏ ఊచనైనా సరే పట్టుకొని కదులుతున్న బస్సులో ఇటు భూమ్మీదికి కాక (నూకలులేక) అటు బస్సుపైకి కాక అలా (త్రిశంకు) స్వర్గంలోకి ఊగుతూ ప్రయాణం చేస్తుంటారు. అలాంటప్పుడు కంగక్షర్ల

కెంత హాయి! చచ్చే రష్‌గా ఒట్టి టిక్కెట్లు యివ్వటానికి మాత్రం వీలు పడలేదని, డబ్బులు మాత్రం పుచ్చుకో వీలుపడిందనీ అంటుంటారు!

మరికొందరు వసంతరాయళ్ళు బస్సునొక ఉద్యానవనమనీ, బస్సుచేసే డబడబలు కోకిల కూతలనీ, బస్సురష్‌లో తిరుగుతున్న జనం భ్రమరాలనీ, స్తబ్దంగా సుల్చొన్న వాళ్ళు చెట్లనీ వాళ్ళకీ కొమ్మలు, రెమ్మలుగా చేతులూ, పువ్వులు చొక్కా గుడ్డలమీద వుంటయి గాబట్టి సరి పెట్టుకోవచ్చుననీ ఊహిచుకొని, బస్సులో ఎక్కి దిగుతుండే నితంబినీ జనంతో వీలైతే ప్రణయ కలాపం సాగించి (అవతలవాళ్ళు తిరగబడితే ప్రళయ కలాపం అవుతుంది!) దశవిధ మన్మథావస్తలూ పడుతుంటారు! కొందరు సోదరీమణులు యిలా దారిలో నిలబడివుండే ఆ వసంతరాయళ్ల కళ్ళల్లోనుంచి వర్షం కురిసేలాగా చేస్తుంటారు! (ఈ పని యెక్కడా జరిగినట్లు లేదుమరి!)

పాపావలం చక్కగా ఏ బస్సులో ఎక్కి ఎక్కడ దిగచ్చో రాసియిచ్చి చిట్టిపంతుల్ని పంపించేశాడు నగరాన్ని చూసిరమ్మని.

ఆ బస్సులు, జనం నగరాన్ని చూడగానే చిట్టిపంతుల్లో అంత క్రితం నుంచి దాక్కొని వున్న సరదా అంతా ఒక్కసారే బయట పడింది. ఎలాగైనా బస్సు ఎక్కి పోవాలని నిర్ణయించుకొని, జనంలో నిలబడ్డాడు. అబ్బో! ఏం జనం! బస్సు! ఆ స్టేజిలో ఒక్క బస్సూ ఆగకుండా ముందుకుపోయి ఎక్కడో ఓచోట ఆపి జనాన్నిదింపటం; యిక్కడ క్యూ వదిలి జనం అంతా రేసుగుర్రాల్లా పోటీ పడి ఆ బస్సుదాకా పరిగెత్తడం, తీరా వాళ్లు అల్లంత దూరంలో వుండగానే ఆ బస్సు ఆ నాడు రాముడికి అందీ అందకుండా పరిగెత్తిన (తెలుగు) లేడిలాగా, ప్రేమ (పిచ్చి) గలవాళ్ళకి అందుబాటులో కన్పించి, జాడ లేకుండా పోయిన ప్రేయసిలాగా, రిజల్ట్సు వచ్చిననాడు భూతద్దం వేసిచూసినా కన్పించని హాలుటికెట్టు నెంబరులాగా, అది త్వరుమనంగానే వాళ్లు మళ్ళీ యువతలకు మళ్ళగానే యింకో బస్సు స్టేజిలో ఆగి వుండటం "అరెరే!" అనుకుంటూ ముందు పరిగెత్తినంతవేగంతోనూ వెనక్కి రాబోవటం. ఇలా రెంటికీ చెడిన రేవడి లాగా అవటం ఇదంతా గమనించాడు చిట్టిపంతులు.

అలా నిలబడి సినిమాలా చూస్తున్న అతని దగ్గరికి వచ్చినతడు స్పృహలో వున్నాడో లేదో అని వంగిచూచి ఓ కళ్ళజోడు అతని ముఖానికి పెట్టగానే అప్పుడు చిట్టిపంతులకు అనుపప్పగాకన్పించి "ఓహ్‌ బాగుంది" అన్నాడు. వచ్చినతడువచ్చినంత స్పీడుగా "పారిస్ చష్‌మా పీస్! ఓన్లీటెన్ రూపీస్" అన్నాడు. "దస్ రూప్యాలేసార్. మీకి ముఖమ్ ఖూబ్ సూరత్ వుందీ! లే లే రాజా లేలే! అన్నాడుకూడా. చిట్టిపంతులకు ఏంచెయ్యాలో తెలీలేదు! పదిరూపాయలు యివ్వకపోతే జనం ఏమనుకుంటారో ఇవ్వటానికి మనసు ఒప్పటం లేదు. మూడువ్రేళ్ళుచూపి "మూడు రూపాయలే వున్నై" అన్నాడు అమాయకంగా.

వాడు కొంచం ననిగి "పాంచ్‌రూప్యా బదూ. రూపాయల్" అని చివరకు పైసలాగా నాల్గురూపాయిలు పుచ్చుకొని వెళ్ళిపోయాడు. క్యూలోవున్న జనం అసలిదేమో పట్టనట్టే వూపుకున్నారు... సయమే ఎవ్వాళ్ళ చేయడంలేదు. ఇంతలోకి ఓబస్సు చార్మినార్ దాకా పొయ్యేది వచ్చి ఆగబోయి, మళ్ళా యెందుకో బయలుదేరి పోయింది. "క్షణ క్షణముల్ జవరాండ్ర చిత్తముల్" అన్నారు. పెద్దవాళ్ళు కాని బస్సు స్త్రీ కాదే-అనటానికి వీల్లేదు అదిఅన్ని భాషల్లోనూ స్త్రీలింగమేగా!)

ఆ కదిలి వెళ్ళిపోతున్న ఆ బస్సులోకిక్యూలోంచి వదిలి చాలా జనం పరిగెత్తి వెళ్ళి బస్సులోని ఏ భాగం దొరికితే అదేపట్టుకొని వ్రేలాడటం చూశాడు చిట్టిపంతులు. అన్నిటికన్నా ముందు ఆబస్సుకు ముందుండి లిప్‌స్టిక్ రాసిన పెదవులు తెల్లందేబట్లు (ఎందుకంటే నవ్వు తెల్లగా వుంటుందంటారు తెలుగు కవులు) నవ్వుతూ డ్రైవరకు చెయ్యూపించింది. ఆ డ్రైవరు - కండక్టరుబెల్లు కొట్టినా ఆపే రకం మనిషికాదు మరి! అతడంత స్పీడులో స్టీరింగుమీద చేతులానించి, కళ్ళజోళ్ళోంచి గ్రుడ్లు బయటికి వచ్చేలా విసుగుగాచూసి, కారు పోనిస్తూనే వున్నాడు. వెనకనుంచి ఆ అంజగత్తె! (అనుమానించకండి మరి! ఆడవాళ్ళు దూరానికి అందంగా వుంటారట. మగవాళ్ళు దగ్గర్లో అందంగా కన్పిస్తారట) అతిత్వరగా ఆ బస్సు ఎక్కేయటం! సునాయాసంగా జరిగి పోయింది.

అది చూడగానే చిట్టిపంతులకి చాలా ఉత్సాహం వచ్చింది. తనకన్నా ఆమే నయం! ఉదయం తొమ్మిదిన్నరనుండి పదకొండుదాకా బస్సుకోసం చూస్తున్నాడు అరక్షణంలో ఆమె బస్సెక్కేసింది. ఎంత నామర్దా! పురుషజాతికి? (ఉన్నవాళ్ళందర్నీ అనటానికి వీల్లేదు! అక్కడ) చివరికి నడుం బిగించి తానూ ఎక్కాలనుకున్నాడు. నిజమే ఇంత తేలిక పని చేయడానికి ఆలోచిస్తే తాను యింకేం పనులు చేయగల్గుతాడు. వెంటనే ఆ క్యూలోంచి విడుదలై యిక రాబోయే బస్సు ఎక్కి తీరాలని తీర్మానించుకున్నాడు. కాని ఎంతసేపటికీ బస్సు రాదే! చిట్టిపంతులకి ఉత్సాహం, అంతా థర్మాస్ ప్లాస్కులో పోసినా చల్లారిపోతున్న కాఫీలా చల్లారి పోయింది.

చిట్టిపంతులు సాలార్‌జంగ్ మ్యూజియం దాకా పోవాలి బస్సు నెంబర్లన్నీ కంఠత పట్టేడు. 8 వ నెంబరుది చార్‌మినార్ పోతుందట! కాని వస్తున్న బస్సు పదహారో నెంబరుది. రెండెన్మిదులు పదహారేగా! (ఏమో! యీ ఎక్కాలు గూడా వేషాలు మార్చుకుంటున్నాయి! చూడండి ఒక కాఫీకి రెండు నయాపైసలట, రెండు కాన్లకి రెండు రెళ్లు నాలుగు కాదట మూడేట!) అంచేత తనకి కావల్సింది ఒక ఎన్మిదే! అందుకని చిట్టిపంతులు ఆ వస్తున్న బస్సునెలాగైనా ఎక్కితీరాల్సిందే అనుకున్నాడు.

పదహారో నెంబరు- ఆ బస్సులో డ్రైవరు చక్రపాణి కండక్టరు ఖాన్ యిద్దరూ వచ్చారు!

(ఇక్కడ యిద్దరూ అనటానికి కారణాలున్నై చక్రపాణిగారి మొగం పొద్దుటే ఎవరన్నా చూస్తే చాలట! సాయంత్రంలోగా ఏదన్నా అనర్థం తప్పదట! ఖాన్ గారి ముఖం తప్ప. తతిమ్మాశరీరం ఏదిచూచినా ఫర్వాలేదట.) స్టేజీ పావుమైలుందనగానే ఖాన్ రెండు బెల్లులుకొట్టి "రైటసాబ్" అన్నాడు (చక్రపాణికి బ్రహ్మచెముడట! ఏదో

# దినదినం గండమే

## సోమసుందర్

దినదినము గండమే
ఘనమైన సర్పమే!
బ్రతుకు బ్రతుకున నిప్పు
ఉమిసినది ప్రస్తుతము!

ఆకళ్ళ వాకిళ్ళు అనదలకు రోకళ్ళు
చీకట్లు చింతలూ మూలిగినలోగిళ్లు
కలిమిగలవారలకు భోగాల పోకిళ్లు
చెలిమి జగమున శూన్యపథమైన దీనాడు!

ఇరువదేడులనుండి పెంచినది ఈ చెట్టు
విషముష్టి ఫలరాశి నొసగుచున్నది నేడు
తేపేమి భార్గవా! గండ్రగొడ్డలి నేడు
తెగనరికి నందనము శుభ్రమొనరించాలి.

ఈ దరిద్రము చెంగలించిన సముద్రమ్ముగా సోకిన ప్రాణగొడ్డమీ విషద్రుమము
సర్వజనసంహార మొనరించ వేచినది
పర్వదిన మికరాదు నేడు వ్యర్థముకాగ!

పాలిపోయిన పాపపెదవులకు నవ్వేది?
వాలిపోయిన గుడిసె పంచలకు దివ్వేది?
దారిదోపిడి పడిన దౌర్భాగ్య మానవుడు
సారెసారెకు మొక్కుకొనిన సిరి కల్గునా?

నిర్బంధ దాంపత్య మింకెంతకాలమో?
దుర్భర భయానకము తొలగించు టెన్నడో
ఉదయాద్రి అరుణారుణోష స్సమగ్రమై
హృదయ సానువు లంధతమసాల కూల్చదా?


ఒకచోట పెనువరద లొకచోట దావాగ్ని
ఒకచోట భూకంప మంతటా రోదనము
సంవేదనా భరిత సంకుల జనాంతరము
నిశ్చేష్టితాలోక అసమర్థ పౌరుషము

దినదినము గండమే
ఘనమైన సర్పమే!
జీవనాంకురాల
విషము ఉమిసెను నేడు!

ఒకటన్నా విస్తృత్తుందని! అసలు స్టేజీలదగ్గర బస్సులు ఆపే పాపం ఏ డ్రైవరూ చేయడు! అందులో మరీ రష్‌గావున్న స్టేజీ మాట చెప్పాలా?

చక్రపాణిగారు చేయాల్సిందంతా చేసి, ఆ స్టేజీ ముందు బస్సు ఏ కారణంతోనూ ఆగకుండా చేశాడు. అసలే ఆ బస్సు చాలా రష్‌గావుంది. అందులో అది మాంచి ఆఫీసుల టైం. కాలేజీల టైం. ఆ క్రిక్కిరిసిన బస్సులో చిట్టిపంతులు చెయ్యాలని అనుకోకుండా ఓ కాడువలుపు ముసలమ్మ మోచేయినుంచి క్రిందిభాగం వ్రేలాడ్తుంటే అదే పూతగామాల్ని అని గట్టిగా పట్టుకొని ఒక కాలు పుట్‌బోర్డుమీద పెట్టబోతుంటే రెండో కాలుకీ ఆ మొదటి కాలుకీ లంకెలావున్న ఆ పంచెవల్ల రెండోకాలూభూమ్మీద నిలవను ఫో! అందిట!

ఆ ముసలమ్మ పాపం అలా ఓ మగకొంకె పెధవ తన చేయి హఠాత్తుగా పట్టుకొన్నందుకు హడలి (దానికి సరైన పదం ప్రాణిగ్రహణం!) ఆ ప్రక్కగావున్న ఓ పడుచమ్మ భుజాన్ని ప్రాణ రక్షణార్థం పట్టుకొందిట! ఆ పడుచమ్మ తొలుత తన మెడలోని అభరణాన్ని కాజెయ్యడాని కెవ రన్నా పూసుకున్నారేమోనని కెవ్వుమని అరచి తర్వాత అవన్నీ రాడాగోల్డు కవరింగ్ వర్క్సువే గదా పోనిమ్మని అనుకొని ఆ ప్రక్కనేవున్న మనిషిని, తన భర్త అనుకొని 'అమ్మ దొంగోయ్' అని రెండో అరుపుఅరచి అభయం యిమ్మని పట్టుకొంది ఈ లోగా అంతస్పీడులోపోతున్నఆ బస్సులో ఇలా వ్రేలాడటం యిష్టంలేక గామాల్ని చిట్టి పంతులు - బస్సుపూత అనుకొని అతడు పట్టుకొన్న అవ్వా, ఆమె ప్రాణానికి రక్షణ అను కున్న ఆ పడుచమ్మా, టెంపరరీగా ఉన్న ఆమె భర్తలావున్న పురుషుడూ లంగజాట్టుకొని క్రింద




## బ్రతుకు బాటలు - 4



ఫొటో: ఎ. వి. వి నరసింగరావు.

పడేందుకు సిద్ధమయ్యారు! ఈ ఖంగారులో చక్ర పాణి స్టీరింగ్ ఎటుదిప్పాలో తెలీక ప్రక్కగావున్న ఓ హోటల్ గేటులోకి మలిపాడు!

ఆ హోటల్ బయట వున్న రూఫ్‌గార్డెన్‌లో కుర్చీలనిండా జనం కూర్చొన్నారు! ఓ సప్లయిర్ గోవర్థనం - పళ్ళెంలో తెస్తున్న మంచినీళ్ళ గ్లాసు లన్నీ ఒకటీ మిగలకుండా క్రింద పారేసి అలా బస్సు ఆ కట్టడంలోకి ప్రవేశించడంతో. ఇక ఇన్సూరెన్సు చేసుకున్నా కష్టమే అన్పించి భయపడి పరిగెత్తాడు. ఆరూఫ్‌గార్డెన్‌లోకూర్చున్న జనంఅంతా ఆ రోజుతోవాళ్ళకాయుష్షు తీరిందని, ఎరక్కపోయి దానిలోకి వచ్చినందుకు తిట్టుకొంటూ పూర్వపు జానపదకథల్లో మదమెక్కిన ఏనుగులు విహరించి నప్పుడు జనంలాగా ఇటూ అటూ పరిగెత్తడం ప్రారంభించారు! (కొందరకో మాయరోగంవుంది. ఎదుట ఎలాంటి విలువైన పదార్థాలున్నా కొందర కవ్పించవీయదు మనకి!) ఈలోగా చిట్టిపంతులు అయనకున్న లింకులోని జనం అంతా క్రింద పడ్డారు. చక్రపాణిగారు వేసిన సడెన్‌బ్రేకు (బస్సులు జాతీయం చేసినప్పటినుంచి బ్రేకులు విరంకుశంగా వాటిష్టమొచ్చినే పడ్తున్నాయట! అవి పడటానికి ఓ రికమండేషన్ కావాలిట!) చాలా సేపటికి గాని అది పడలేదట!

ఈలోగా క్రిందపడ్డ చిట్టిపంతుల్ని, ఆ వర్గాన్నంతా లేవదీశారుట జనం! అటంటాంబు పడినా ఫర్వాలేదనుకొని కాఫీ త్రాగుతున్న ఓ డాక్టర్ ధనుంజయగారు వచ్చి చిట్టి పంతులుకే ఎక్కువ దెబ్బతగిలే అవకాశం వుందనీ తతిమ్మా వాళ్ళంతా అయనమీద పడివుండటం వల్ల వాళ్ళ కేమీ ఫర్వాలేదని, చిట్టిపంతుల్ని పరీక్ష చేయటానికి వచ్చాడట! ఈ లోగా చిట్టిపంతులు స్వ్యారుగా చని పోయివుంటాననీ, వస్తున్నాయన యమధర్మ రాజు అయివుంటాడని - లేక అయనదగ్గరకే తనని తీసు కెళ్తున్నారేమోనని ఈ గలాటాచూద్దామని వస్తున్న హోటల్లో వంటవాణ్ణి చూసి అనుకొన్నాడట.

"ఎందాకా వచ్చాం! వైతరణి దాటామా!" అన్న చిట్టి పంతుల్ని లేవదీసి నిలబెట్టి వైతరణి లేదు, వల్లకాడూలేదూ! హోటలు దాటందే?- ఇంకా డ్రైవర్ మంచివాడు - అసలు బస్సులో జనాన్నీ, హోటల్లో కాఫీత్రాగే జనాన్నీ మొత్తం కొందరిని జనాభా లెక్కలోంచి తగ్గించేసేవాడు! అంటూ లేవదీశారు.

హోటల్లో తనఎదుట ఇంత గొడవ జరుగు తున్నందుకు హడలిపోయిన సుబ్రహ్మణ్యయ్యరు, "మురుగా మురుగా!" అంటూ ప్రక్కనే వున్న ఫోనెత్తి డైలు చేయటం మరచిపోయి, 'హల్లో ఎన్న! పోలీసు స్టేషనా? హోటల్లోడా ... యాక్సిడెంటు' అంటూ చెప్పుకుని పోతున్నాడు.

కండక్టరు యాక్సిడెంటులో మృతుల ... లెక్కపెడ్దామని అసలు తాను బ్రతికివున్నాడో లేదో అనుమానంకల్గి వూరుకున్నాడు. క్షణంలో జరిగిన యీ బీభత్సాన్ని చూసి చక్రపాణి రెండు సార్లు మూర్ఛపోయి వూరుకున్నాడు.

ఈ లోగా చక్రపాణిగార్కి చక్రం త్రిప్పే నేర్పుకు తగిన బహుమతి ఏదిస్తే బాగుంటుందని బ్రతుకు జీవుడా అనుకున్న వాళ్ళంతా ఆలోచిస్తూ వుండిపోయారు - తన హోటల్లో పగిలిన కప్పులు విరిగిన జేబుల్లు, కుర్చీలసంఖ్య తయారుచేసి నష్ట పరిహారం ఎవర్నడగాలి అని సుబ్రహ్మణ్యయ్యరు గారు ఆలోచిస్తూండిపోయ్యారు.

★